

పోలీస్ కవాతులో పాల్గొన్న ఎస్ఐ ఉపేందర్

## ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

బయ్యారం, నవంబర్ 17 : ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పోలీసులకు సహకరించాలని ఎస్సై ఉపేందర్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని గురుమెళ్ల, మెట్ల తిమ్మాపురం, బాలాజీపేట గ్రామాల్లో పోలీస్, సీఆర్పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైపోతం..

- పచ్చటి పల్లెలపై విషం చిమ్ముతున్నది..
- ఆ పార్టీ హామీలను ప్రజలు నమ్మొద్దు
- రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత
- దేశంలో ఎక్కడాలేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమం
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, నవంబర్ 17 : ప్రజలను మభ్యపెట్టేందుకే కాంగ్రెస్ హామీలను గుప్పిస్తున్నదని, ఆ పార్టీకి ఓటేస్తే ఆగమైపోతమని ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. శుక్రవారం నాల్గో రోజు ఆమె కురవి మండలం కంచర్లగూడెం, నారాయణపురం, సూర్యతండా, నల్లెల్ల, గాజాతండా, టేకులతండా, తిర్మలాపురం, రామచంద్రాపురం, రేకులతండా(కే)ల్లో డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా గడపగడపకూ సంక్షేమాన్ని అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలువాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పచ్చగా ఉన్న పల్లెలపై విషం కక్కేందుకు కాంగ్రెస్ నాయకులు బయలు దేరారన్నారు. 'అమ్మకు అన్నం పెట్టలేనోడు...చిన్నమ్మకు బంగారు గాజులు ఇస్తా'నంటున్నాడని.., కాంగ్రెస్ మాటలను నమ్ముదామా అని ప్రజలను ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడైనా కాంగ్రెస్ చెబుతున్న ఆరు గ్యారంటీలు అమలవుతున్నాయా ప్రజలు ఆలోచించాలన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి మనకు రాజకీయ భవిష్యత్‌ను కల్పించిన మహానీయుడు కేసీఆర్ అని, పదిశాతం రిజర్వేషన్‌ను తీసుకొచ్చి మన పిల్లల జీవితాల్లో వెలుగులు నింపిన దేవుడని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నిజమైన సేవకుడన్నారు. భవిష్యత్ రాజకీయ నాయకులకు ఆయన జీవితమే దిక్సూచి అన్నారు. ఏడు పదుల వయస్సులో కూడా యువకులతో పోటీ పడి సేవ చేస్తున్నాడన్నారు. మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, నిత్యం మీకు అందుబాటులో ఉండే సేవకుడి ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాలన్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ...రెడ్యానాయక్ అంటేనే అభివృద్ధి అనే పేరు తెచ్చుకున్నానన్నారు. మీ మీ గ్రామాల్లో ఏ శిలా ఫలకాన్ని అడిగినా మీకు తెలుస్తుందన్నారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు తెలంగాణలో ప్రతి ఒక్కరికీ అందుతున్నాయన్నారు. ఆసరా పెన్షన్‌తో వృద్ధులు, రైతుబంధుతో రైతులు, పెన్షన్‌తో ఒంటరి మహిళలు, దివ్యాంగులు గౌరవంతో బతుకుతున్నారని, సంతోషకరమైన రోజులను మరిచిపోవద్దన్నారు. అన్నం పెట్టినోడిని ఎప్పటికీ మరువొద్దన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కో ఆర్డినేటర్ ముండ్ల రమేశ్, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, గుగులోత్ రవి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి , సూరయ్య, కృష్ణమూర్తి, ముస్తఫా, కృష్ణ, రామచంద్రయ్య, బుజ్జి, భద్రు, గణేశ్, అల్లూరి వాసురాజు, పట్టాభిరామరాజు, చంటి, కిశోర్‌వర్మ, భాస్కర్, అర్జున, పట్టాభి రాధ, రాము, రాజూనాయక్, నరహరి, నెహ్రూ, బోడ శ్రీను, యతిరాజ్, రఫీ, సూర్య, కిరణ్, మంగీలాల్, జ్యోతి, సంజీవ, చంద్రు, నవీన్, రాము, శివ, శ్రీను, రాంబాబు, శ్రీను, సుధాకర్ పాల్గొన్నారు.



కురవి: దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాజాను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

### బీఆర్ఎస్‌లో చేరిన దివ్యాంగుల సంఘం జిల్లా నాయకుడు

ఎన్‌పీఆర్డీ(దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక) జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాజా బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కురవి మండలం నల్లెల్లలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

# చల్లాను గెలిపిస్తే మరింత అభివృద్ధి

- ఆయన గెలిస్తే రైతుబంధు 16వేలు వస్తది
- 24 గంటల కరెంటు కొనసాగుతది
- పరకాలలో కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తాం
- చల్లా ధర్మారెడ్డి ఉత్తముడు.. భారీ మెజార్టీతో ప్రజలు ఆయను దీవించాలి
- పాలిచ్చే బర్రెను వదిలి దున్నపోతును తెచ్చుకుంటరా?
- పరకాల ప్రజా ఆశీర్వాదసభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

వరంగల్, నవంబర్ 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పరకాల ప్రజలను కోరారు. శుక్రవారం పరకాల శివారులో జరిగిన నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. చల్లా ధర్మారెడ్డి ఎమ్మెల్యేగా ఉంటేనే పరకాల నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే ఇప్పుడు ఎకరాకు రూ.10 వేలు ఉన్న రైతు బంధు ఆ తర్వాత రూ.16 వేలకు పెరుగుందని చెప్పారు. చల్లా ధర్మారెడ్డి గెలిస్తేనే 24 గంటల కరెంటు కొనసాగుతుందన్నారు. చల్లా దర్మారెడ్డి ఉత్తమమైన మనిషి అని కితాబునిచ్చారు. ధర్మారెడ్డి తన వద్దకు ఎప్పుడు వచ్చినా పరకాల నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసమే వస్తారని, వ్యక్తిగత పనులు ఏమీ అడగరని పేర్కొన్నారు. పరకాల నియోజకవర్గంలో సాగునీటికి అవసరమైన దేవాదుల, చలివాగు, ఎస్సారెస్పీ పనులు పూర్తి చేయాలని కోరుతారని చెప్పారు. పరకాలను అన్నివిధాలా మరింత అభివృద్ధి చేసుకుందామని, ఈ బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. 'పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి మంచి మనిషి. మీకు మంచి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మల్ల మార్పు కోరుకునుడు ఎందుకు?. ఎవరైనా పాలిచ్చే బర్రెను వదులుకొని దున్నపోతును తెచ్చుకుంటరా? మంచిగ పని చేస్తున్న ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి. పరకాల అభివృద్ధి ఇంత కంటే వేగంగా జరుగుతుంది. పరకాల అభివృద్ధి బాధ్యత నాది' అని స్పష్టం చేశారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ సర్కారు చేసిన నిర్వాకాలతో ఉపాధి కోసం పరకాల ప్రజలు భీవండికి వలస పోయారని, తెలంగాణ వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని గుర్తుచేశారు. దేశంలోనే అతి పెద్ద టెక్స్‌టైల్ పార్కును పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి చేసుకుంటున్నామని, త్వరలోనే దీన్ని ప్రారంభించుకుంటామని చెప్పారు. పరకాలలోని న్యాయవాదులు సూచించినట్లుగా ఇక్కడ కోర్టు ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామన్నారు. అవసరమైతే సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌తో సంప్రదించి పరకాలలో కోర్టు ఏర్పాటుకు ఉన్న అవకాశాలను తెలుసుకుంటామన్నారు. కోర్టు ఏర్పాటు కోసం ఏది ఉత్తమైన మార్గమో దాన్ని అనుసరించి పూర్తి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయమే అంతిమమని, ఎన్నికల్లో ప్రజలే గెలవాలన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణను కష్టపడి అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని, ఇప్పుడు ఎవరి చేతిలోనో పెడితే రాష్ట్రం మళ్లీ వెనక్కి పోతుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలను అమలు చేసుకుంటున్నామన్నారు. సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా అమలు చేయాలంటే ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా లేకుంటే పదేండ్ల కష్టం బూడిద పాలవుతుందని చెప్పారు.

## రూ.5,500 కోట్లతో రూపురేఖలు మార్చేశాం..

### సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే నియోజకవర్గ ప్రగతి : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, నవంబర్ 17: సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే తొమ్మిదిన్నరేళ్లలో రూ.5.5వేల కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేసి నియోజకవర్గ రూపురేఖలు మార్చామని పరకాల అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. స్థానిక వెల్లంపల్లి రోడ్డులో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలకుల హయాంలో పరకాల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కుట్రలు పన్ని పరకాల రెవెన్యూ డివిజన్‌ను రాత్రికి రాత్రే తరలించారని విమర్శించారు. కానీ ప్రతేక రాష్ట్రంలో పరకాలను అన్ని విధాలా అభివృద్ధి చేసుకున్నామని చెప్పారు. నియోజకవర్గంలో కొత్తగా రెండు మండలాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు రెవెన్యూ డివిజన్‌ను పునరుద్ధరించుకొని పాలనా భవనాలను కార్పొరేట్ తరహాలో నిర్మించుకున్నామని వివరించారు. పరకాల శివారులో వంద పడకల దవాఖాన నిర్మాణం శరవేగంగా జరుగుతున్నదని, అది పూర్తయితే చట్టుపక్కల మండలాలకు వైద్య సదుపాయాలు మెరుగవుతాయన్నారు. పరకాలలో ప్రధాన రహదారులన్నింటిని విస్తరించుకుని నలువైపులా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసుకున్నామని, బీఆర్ఎస్ పాలనలో పరకాల ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. అలాగే గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో సీఎం కేసీఆర్ చొరవతో దేశంలోనే అతి పెద్ద కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును నిర్మించుకున్నామని, తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వివరించారు. గీసుకొండ మండలంలో రూ.38 కోట్లతో చేపట్టిన కోనాయిమాకుల ఎత్తిపోతల పథకం పూర్తయిందని, దీని ద్వారా పలు మండలాల్లో 18.5వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించాలని, సీఎం కేసీఆర్ పది కాలాల పాటు ఉంటేనే రాష్ట్రం, నియోజకవర్గం సుభిక్షంగా ఉండడమే గాక సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. అభివృద్ధిని ఓర్వని కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని కానీ ఆ పార్టీకే గ్యారెంటీ లేదని, స్కీముల పేరుతో తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. విపక్షాల మాటలు నమ్మొద్దని, నమ్మి ఓటేస్తే పాత రోజులు పునరావృతం అవుతాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి సత్యవతి రాథోడ్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, బస్వరాజు సారయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**




★Need an Accountant (1-2 years Experience) and Pharmacist (0-2years) for reputed Hospital in Hanamkonda. Cont: 7337222096.
NTW-322861

★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★మీరు మీ గ్రామంలో 10th , ఇంటర్, డిగ్రీ, చదివి ఖాళీగా ఉన్నారా? ఈ అవకాశం మీసోసం. సంప్రదించండి.। సెల్: 6281277956
NTK-322140

**కావలెను**

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315291

**SURNAME CHANGE**

I, LINGAMPALLY SURESH S/o LINGAMPALLY NAGARAJU Mother: LINGAMPALLY LALITHA. Spouse LINGAMPALLY SUREKHA R/o H.No. 1-4-382/6, Asra Colony, Nirmal-504106. India have Corrected our Spelling in Surname as LINGAMPELLY SURESH S/o LINGAMPELLY NAGARAJU, Mother: LINGAMPELLY LALITHA Spouse BIDARKOTA SUREKHA and Solemnly Declare . Passport No. E8387915

**FLATS FOR SALE**



★2 x 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No. 11. Loan Facility Available. Cell: 7382332244, 7799320832
NTW-000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565